email : cpmelurudist@gmail.com

# భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

## ఏలూరు జిల్లా కమిటి - ఏలూరు

అడ్రస్ : ఉద్దరాజు రామం భవనం, పవరుపేట, ఏలూరు-534 002, సెల్ : 94907 20501

ఏలూరు,
19-08-2026.

**గౌరవనీయులైన శ్రీమతి వంగలపూడి అనిత గారికి,**

**హోం మినిస్టర్ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**అమరావతి.**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఏలూరు జిల్లా కమిటీ తరపున నమస్కారంతో సమర్పించిన వినతిపత్రం

**విషయం : మా పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడైన తెల్లం రామకృష్ణ, ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు అందుగుల ఫ్రాన్సిస్ మరియు జీలుగుమిల్లి మండల కార్యదర్శిగా పని చేసిన తెల్లం దుర్గారావులను రౌడీషీట్ పేరుతో ఎటువంటి స్పష్టమైన కేసు / దర్యాప్తు కారణం తెలియచేయకుండా పోలీస్ స్టేషన్‌కు పదేపదే పిలిపిస్తూ వేధిస్తున్న పోలీసు అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, అన్యాయంగా పెట్టిన అక్రమ రౌడీషీట్‌ను ఎత్తివేయాలని కోరుట గురించి ...**

ఆర్యా !

1. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడైన తెల్లం రామకృష్ణ (ఎస్టీ) - తండ్రి రాజులు (లేటు) వంకావారిగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లాకు చెందినవారు.

2. సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ సభ్యుడైన అందుగుల ఫ్రాన్సిస్ (ఎస్సీ) - తండ్రి చిన్న వెంకన్న (లేటు), బుట్టాయిగూడెం, బుట్టాయిగూడెం మండలం, ఏలూరు జిల్లాకు చెందిన వారు.

3. జీలుగుమిల్లి మండల కార్యదర్శిగా పని చేసిన తెల్లం దుర్గారావు (ఎస్టీ) - తండ్రి రాజులు (లేటు) వంకావారిగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లాకు చెందినవారు.

పైన తెలిపాన ముగ్గురు పై రౌడీషీట్ ఉందనే కారణంతో పోలీసు అధికారులు ఎటువంటి స్పష్టమైన కేసు వివరములు తెలియజేయకుండా పోలీస్ స్టేషన్‌కు రావాలని పదేపదే ఆదేశిస్తున్నారు.

పోలీసు అధికారులు ఫోన్ ద్వారా / మౌఖికంగా పిలుస్తూ, “మీపై రౌడీపీట్ ఉంది, స్టేషన్‌కు రావాలి” అని చెబుతున్నారు. అయితే రామకృష్ణను, అందుగుల ఫ్రాన్సిస్‌ను, దుర్గారావును ఏ కేసు లేదా ఏ దర్యాప్తు నిమిత్తం పిలుస్తున్నారో స్పష్టంగా తెలియజేయడం లేదు. దీనివల్ల వీరికి తీవ్ర మానసిక ఇబ్బంది, మరియు వేధింపులకు గురవుతున్నారు. తెల్లం రామకృష్ణకు ఇటీవల హార్ట్ ఎటాక్ వచ్చి 15 రోజులు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. అందుగుల ఫ్రాన్సిస్‌కు కూడా గుండె జబ్బుతో స్టంట్ వేశారు. ఇద్దరు ప్రస్తుతం మందులు వాడుతున్నారు.

తెల్లం రామకృష్ణ డిగ్రీ చదువుకొని విద్యార్థి సంఘం ద్వారా కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై పూర్తికాలం కార్యకర్తగా, గత 15 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా మరియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా పని చేస్తున్నారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మాత్రమే రామకృష్ణ మండలంలో పని చేస్తున్నారు. ఈయనపై అక్రమ రౌడీషీట్ ఓపెన్ చేశారు.

*2వ పేజిలో ...*

అందుగుల ఫ్రాన్సిస్ సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ సభ్యునిగా గత 20 సం॥రాలుగా పని చేస్తున్నారు. అందుగుల ఫ్రాన్సిస్ కూడా గిరిజనులకు అండగా నిలబడి పోరాడుతున్నాడని గత 15 సంవత్సరాల క్రితం అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఇప్పటికీ దానిని కొనసాగిస్తున్నారు. 15 సంవత్సరాల నుండి వేధింపులకు గురి చేస్తున్నారు. తెల్లం దుర్గారావు సిపిఎం జీలుగుమిల్లి మండల కార్యదర్శిగా పని చేసియున్నారు. ఈయనపై కూడా రౌడీషీట్ పెట్టి వేధిస్తున్నారు.

సిపిఎం పార్టీ 1/70 చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరుతున్న పార్టీ. ఏలూరు జిల్లా ఏజెన్సీలో గత 30 సంవవత్సరాలుగా సిపిఎం పార్టీ గిరిజనుల తరపున నిజాయితీగా, నికరంగా పని చేస్తోంది. నాయకత్వం మీద అనేక తప్పుడు కేసులు వచ్చినప్పటికీ వాటిని ఎదుర్కొని గిరిజనులపక్షాన నిజాయితీగా పని చేస్తుంది.

దానిలో భాగంగానే తెల్లం రామకృష్ణ, అందుగుల ఫ్రాన్సిస్, తెల్లం దుర్గారావులు గిరిజనుల పక్షపాతిగా గిరిజన, ఇతర పేదలకు అనుకూలంగా సిపిఎం అవగాహనను అమలు చేస్తున్నారు. అలాంటి నిజాయితీగా పనిచేసే సిపిఎం పార్టీ జిల్లా నాయకులపై రౌడీషీట్ ఓపెన్ చేయడం చాలా బాధాకరం.

రౌడీ షీట్ ఉందనే ఒక్క కారణంతో, ఎటువంటి నిర్దిష్ట దర్యాప్తు కారణం లేకుండా లేదా చట్టబద్ధమైన నోటీసు లేకుండా రామకృష్ణను, ఫ్రాన్సిస్, దుర్గారావును పదేపదే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేధించడం, బెదిరించడం లేదా వారి స్వేచ్ఛకు అనవసరంగా భంగం కలిగించడం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మినిస్టర్‌గారు ఈ విషయాలన్నిటినీ పరిగణలోకి తీసుకొని తెల్లం రామకృష్ణపై, అందుగుల ఫ్రాన్సిస్‌పై, తెల్లం దుర్గారావుపై పెట్టిన అక్రమం రౌడీషీట్‌లను రద్దు చేయించగలరని సవినయంగా సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము.

**మా విజ్ఞప్తులు :**

– పోలీసులు చట్టబద్ధమైన కారణంతో విచారణ చేయాల్సి ఉంటే తెల్లం రామకృష్ణ, అందుగుల ఫ్రాన్సిస్, తెల్లం దుర్గారావు చట్టానికి పూర్తిగా సహకరిస్తారు. అయితే వారి పట్ల ఎటువంటి అక్రమ నిర్బంధం, బెదిరింపు లేదా వేధింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

– భవిష్యత్తులో తెల్లం రామకృష్ణను, అందుగుల ఫ్రాన్సిస్, తెల్లం దుర్గారావును పిలవాల్సి వస్తే, సంబంధిత కేసు / దర్యాప్తు వివరాలు మరియు చట్టబద్ధమైన నోటీసు ద్వారా మాత్రమే పిలవాలని సంబంధిత అధికారులకు సూచించాలి.

– మా ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను మాకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరుతున్నాము.

– ఈ ఫిర్యాదును స్వీకరించి తెల్లం రామకృష్ణ, అందుగుల ఫ్రాన్సిస్, తెల్లం దుర్గారావు హక్కులను మరియు చట్టబద్ధమైన స్వేచ్ఛను కాపాడుతూ తగిన విచారణ జరిపి న్యాయం చేయాలని మనవి చేస్తున్నాను.

– తెల్లం రామకృష్ణపై, అందుగుల ఫ్రాన్సిస్, తెల్లం దుర్గారావుపై పెట్టిన అన్ని కేసుల వివరాలు గత నెల రోజుల క్రితమే సమాచార హక్కు చట్టం ద్వారా ఇప్పించాలని బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్‌లో అడిగియున్నాము. కానీ నేటికీ చట్ట ప్రకారం వివరాలు మాకు ఇవ్వలేదు. వాటిని ఇప్పించగలరని కోరుతున్నాము.

– తెల్లం రామకృష్ణపై, అందుగుల ఫ్రాన్సిస్, తెల్లం దుర్గారావుపై అన్యాయంగా పెట్టిన రౌడీషీట్‌ను ఎత్తివేయాలని సవినయంగా కోరుతున్నాము.

ధన్యవాదములతో...